మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 9 మార్చి 2025 పేజీలు 8

# అమరరాజా ఫ్యాక్టరీతో మారనున్న పాలమూరు రూపురేఖలు

## - రైల్వే స్టేషన్ ఆధునీకరణకు శ్రీకారం
## - దివిటిపల్లిలో శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**మహబూబ్‌నగర్ బ్యూరో మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో రూ.3,225 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న "అమరరాజా గిగా ఫ్యాక్టరీ -1", "ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్", "లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్", "ఎస్సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" ప్లాంట్లకు కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐ.టి. మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్టీల్,రసాయనాలు మాదిరిగా బ్యాటరీ, సెల్ టెక్నాలజీ పై నేటి కాలం లో నూతనంగా పరిశోధన, అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. అమరరాజా గిగా ఫ్యాక్టరీ -1 కు దివిటి పల్లి లో శంకుస్థాపన ఒక ముందడుగు అన్నారు. వెనుక బడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో అమర్ రాజా బ్యాటరీ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంత రూపురేకలు పూర్తిగా మారుతాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. దివిటిపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరణ చేయ నున్నట్లు వెల్లడించారు. 10 సంవత్సరముల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తెలంగాణ,ఆంధ్రకు కలిపి రైల్వే బడ్జెట్ లో 886 కోట్ల రూ.లు కేటాయిస్తే, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రం లో రైల్వే కు 6 రెట్లు 5337 కోట్ల రూ.లు బడ్జెట్ కేటాయింపు చేసిందని అన్నారు. భవిష్యత్ అభివృద్ధి ని దృష్టి లో ఉంచుకొని రైల్వే స్టేషన్ ఆధునీకరణ కు మంచి డిజైన్ రూపొందించాలని ఆర్కిటెక్ట్ లను,కలెక్టర్ ను కోరారు. అమర రాజ కంపెనీ లో 80 శాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి,తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ శ్రీమతి నిర్మలా జగ్గా రెడ్డి,మహబూబ్ నగర్ ఎం.పి.శ్రీమతి.డి.కె.అరుణ, మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ మహిళా సంక్షేమం కు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. 11 సం. ల లో నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 10 కోట్ల వంట గదుల్లో కట్టెల పొయ్యి లకు బదులు గ్యాస్ కనెక్షన్,14 కోట్ల గృహాలకు త్రాగు నీటి సరఫరా,13 కోట్ల టాయిలెట్ ల నిర్మాణం,54 కోట్ల బ్యాంక్ ఖాతా లు తెరవగా అందులో సగం మహిళల పేరున ఖాతాలు తెరచి నట్లు చెప్పారు."భారత్ మాతా కీ జై" వందే...భారత్ అంటూ తన ప్రసంగాన్ని ఆయన ముగించారు. రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు,



మిగతా 2లో

# అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## - గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ
## - సాగునిటీ కోసం రైతులకు ఇబ్బందులు తేవద్దు అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ద్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృషరావు అన్నారు. శనివారం మంత్రి జూపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండలంలోని గోపల్ దీన్నే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రూ. 1.2కోట్లతో రంగవరం నుండి గోవర్ధనగిరి గ్రామ బిటి రోడ్డుతో పాటు రంగవరం నుండి నాగశనిపల్లికి రూ. 80లక్షలతో బిటిరోడ్డు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది.అదేవిదంగా రూ. 2.2కోట్ల నిధులతో నిర్మించానున్న 33/11కెవి



విద్యుత్ సబ్ స్టేషన్ శిలపాలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సంగీనే నిపల్లి. గోవర్ధనగిరి. గోపల్ దీన్నే గ్రామాలకు మంజురైనా ఎన్‌ఆర్ ఈజిఎస్ నిధులతో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు.

మిగతా 2లో

# పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయలోక్ ఆదాలత్ గొప్ప అవకాశం

## - జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఏళ్ల తరబడి పెండింగ్ లు ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని వనపర్తి జిల్లా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. నేటి లోక్ అదాలత్ ఏడుబెంచ్‌ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులో ఉన్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎల్.బి.సిలో కొనసాగుతున్న సహాయక చర్యలు

## - 4 కోట్లతో అన్ని రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు
## - రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ఎస్.ఎల్.బి.సిలో జరిగిన ప్రమాద సంఘటన ఒక జాతీయ విపత్తు అని సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలలో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకుంటు న్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం ఉదయం అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి వరకు జరిగిన పురోభివృద్ధిపై రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు ఎన్.జి.ఆర్.ఐ. , జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని, సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు త్వరగా కార్మికులను గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. టి.బి.యం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో రెస్క్యూ చేసే సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అన్ని రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు సహాయక చర్యలో అహర్నిశలు కష్టపడి

మిగతా 2లో

## అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు
(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా జూపల్లి సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదని పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లించాలని అధికారులను జూపల్లి ఆదేశించారు. వేసవిలో గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేసేలా ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు సాగునీటి అందించి పంటలు ఎండకుండా చూస్తానని మంత్రి స్పష్టం చేశారు. శ్రీ వారి సముద్రం నుండి బీమా కాల్వకు నీటిని వదిలేలా అధికారులను ఆదేశించి నీటిని విడుదల చేయించారు. అంతకు ముందు కల్వరాల గ్రామ నాయకుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో పర్యటించి మూడు గంటలపాటు గ్రామస్తులతో గడిపి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బీమా కాల్వను సందర్శించి రైతులకు సాగునీటి నిర్వహణలో కలుగుతున్న ఇబ్బందులను జూపల్లి స్వయంగా పరిశీలించారు. కెఎల్ఐ నీటిని బీమా కాల్వకు అనుసంధానం చేయడంతో పాటు గోపల్ దిన్నే రిజర్వాయర్ కు కెఎల్ఐ నీటిని పంపింగ్ చేసి శాశ్వతంగా సాగు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు జూపల్లి అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్. నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆయా శాఖల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య. నాయకులు రాంరెడ్డి. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి. చిన్నారెడ్డి. రవీందర్ రెడ్డి. సుదర్శన్రెడ్డి పాల్గొన్నారు

## ఎస్.ఎల్.బి.సిలో కొనసాగుతున్న సహాయక చర్యలు
(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను తిరిగి 11వ తేదీన ఇక్కడికి వస్తానని..రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇక్కడికి రావడమా లేదా హైదరాబాద్‌లోనే ఎస్ ఎల్ బి సి రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్న ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు డా. వంశీకృష్ణా, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ దోగ్రా రెజిమెంట్ కమాండెన్ట్ పరిక్షిత్ మెహ్రా, మిలటరీ ఇంజనీర్ వికాస్ సింగ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాన్డెన్ట్ ప్రసన్న కుమార్, ఎస్.డి.ఆర్.ఎఫ్ కమాన్డెట్ ప్రభాకర్, సింగరేణి, రైల్వే, ఎన్.జి.ఆర్. ఐ, హైడ్రా తదితర రంగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 4 వ వార్డు నార్సింగాయపల్లి లో మరణించిన గగనం చంద్రశేఖర్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే వనపర్తి పట్టణంలో నరసింగయపల్లి 4వ వార్డుకు చెందిన గగనం చంద్రశేఖర్ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి %మీరాూ% తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది బి పరుశురాం వడ్డే రాజు విజయ్ శ్రీను మహేష్ సహదేవ్ అందరు కలిసి మరణించిన గగనం చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా తెలిపారు.

## అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన బుడ్డోళ్ళ నర్సమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధప డుతూ శనివారం తుది శ్వాస విడిచింది.నర్సమ్మ అకాల మరణానికి చింతిస్తూ,పోమాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండుటి నరేష్ ఆధ్వర్యంలో రూ.5000లను అంతిమ సంస్కారానికై ఆర్థిక సహాయంగా అందించి,ఆమె కుటుంబ సభ్యులకు,పోమాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కుక్కింద రాములు,డైరెక్టర్లు కుక్కింద వెంకటయ్య,గొడుగు శ్రీశైలం,ఇట్యాల రాజశేఖర్, బుడ్డోళ్ల గోపాల్,గ్రామ పెద్దలు మందుల మహేష్,బుడ్డోళ్ల యాదయ్య,కుక్కింద శ్రీశైలం,బుడ్డోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సీడీసి చైర్మన్ గొల్లబాబు(చంద్రశేఖర్ రెడ్డి) అంతిమయాత్ర

## - పాడేమోసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్‌న్యూస్ :** కొత్తకోట పట్టణం కేంద్రంలో గొల్ల బాబన్న గురువారం హైదారా బాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, శనివారం కొత్తకోట పట్టణంలో నిర్వహించిన చంద్రశేఖర్ రెడ్డి అంతిమ యాత్రలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరై కన్నీటి పర్యంతమయ్యారు. గొల్ల బాబన్న పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, ఘనంగా నివాళులర్పించారు ఉదయం11:45నిःలకు చంద్రశేఖర్ రెడ్డి ఇంటి నుండి పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. కాంగ్రెస్ పార్టీ కి ఇది తీరని లోటని,తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయామని ఎమ్మెల్యే దంపతులు తలుచుకుని కన్నీటి పర్యంతమయ్యారు. తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలా కార్యకర్తగా పనిచేశారని,గొల్లబాబన్న కాంగ్రెస్ పార్టీ కి చేసినా సేవలు చిరస్మరణీయం అనీ గుర్తుకు చేసుకుని, ఎమ్మెల్యే దంపతులు స్మశానం వరకు వచ్చి ,నివాళులు అర్పించి,మట్టేసి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం చివరిసారిగా చూడటానికి వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, కొత్తకోట ప్రజలు, గొల్ల బాబన్న ఆకస్మిక రోడ్డు ప్రమాద మరణాన్ని జీర్ణించుకోలేక,చాలా బాధాకరమని,నివాళులు అర్పించి కన్నీటి పర్యంతమయ్యారు.గొల్ల బాబన్న లేదని వార్త జీర్ణించుకోలేకపోతున్నామని పార్టీ కార్యకర్తలు అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుంది

### - సాయుధ దళ పోలీస్ సిబ్బంది తో నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల మేజర్ న్యూస్:** పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయం లో సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, యం టి సెక్షన్ , ఎస్కార్ట్, పిఎస్ఓ ఎస్,బీడీటీమ్స్, డాగ్ స్క్వాడ్,సాయుధ సిబ్బందితో (దర్బార్ ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లాలో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం,కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం ,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై వత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖ కు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఆర్ ఐ వెంకటేష్, సాయుధ దళ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఛావా చిత్రాన్ని తిలకించిన బిజెపి నాయకులు,శ్రేణులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజీ చరిత్రతో తెరకెక్కిన చావా చిత్రాన్ని శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మనోహర్ థియేటర్లో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు, కార్యకర్తలు తిలకించారు. సాయంత్రం డప్పుల మోతలతో థియేటర్ కు చేరుకున్నారు.సినిమా చూసిన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ ,కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు కె.సత్య యాదవ్ మాట్లాడుతు శంబాజీ శివాజీ తరువాత హిందూ సమాజం కోసం పోరాడిన ఘట్టాలు అనిర్వచనీయం అన్నారు.దేశ భక్తి హిందూ సమాజం కోసం పోరాడిన ఛత్రపతి చరిత్ర అందరికీ మార్గదర్శకం అన్నారు.ఈ సినిమాను తెరకెక్కించిన చిత్ర డైరెక్టర్, నిర్మాత చిత్ర యూనిట్ ను అభినందించారు.చిత్రాన్ని జిల్లా,నగర, మండల నాయకులు,మాజీ కౌన్సిల ర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు వందలాది మంది కార్యకర్తలు అన్నారు.

## మారనున్న పాలమూరు రూపురేఖలు
(మొదటిపేజీ తరువాయి)

వాణిజ్య,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం. ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు సెమీ కండక్టర్స్ పరిశ్రమల ఏర్పాటుకు, అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవ తీసుకుని తెలంగాణ లో సెమీ కండక్టర్స్ పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలను తీసుకుంటున్నట్లు వెల్లడించారు ప్రత్యేకంగా తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ %d% ఎనర్జీ స్టోరేజ్ పాలసీ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకు వచ్చినట్లు తెలిపారు. దివిటిపల్లిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్(ఈఎంసీ) కోసం భూములు త్యాగం చేసిన రైతులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ క్లస్టర్ ను మరింత అభివృద్ధి చేసి. తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తామని అన్నారు. తెలంగాణలో చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా లక్ష్యం. పరిశ్రమలు ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా... అన్ని ప్రాంతాలకు విస్తరిస్తాం అని అన్నారు అమరరాజా (గ్రూప్ ఆఫ్ కంపెనీస్" చైర్మన్ ఎం.డి గల్లా జయదేవ్ మాట్లాడుతూ అమరరాజా అడ్వాన్స్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్" తెలంగాణలో 262 ఎకరాల విస్తీర్ణంలో పదేళ్లలో రూ. 9,852 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుందని తెలిపారు ఇప్పటికే రెండు యూనిట్లు నిర్మాణంలో ఉండగా, తాజాగా రూ. 1,900 కోట్లతో మూడో యూనిట్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని అన్నారు "ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్" లిథియం ఫెర్రో ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్ పీ) టెక్నాలజీ ఆధారంగా బ్యాటరీలు, ఇతర కీలక పదార్థాలను ఉత్పత్తి చేయనుంది. దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 800 కోట్ల వ్యయంతో మూడేళ్లలో రెండు దశల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి కానుంది. సుమారు 300 మందికి ఉపాధి లభిస్తుంది. లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్" దివిటిపల్లిలో 20 ఎకరాల విస్తీర్ణంలో... రూ. 502 కోట్ల వ్యయంతో వ్యర్థాల ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఐదేళ్లలో రెండు దశల్లో విస్తరించనున్న ఈ పరిశ్రమకు ఏడాదికి 12.50 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం ఉంది. సుమారు 120 మందికి ఉపాధి లభించనుంది. "సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్"క్యాన్స్, క్యాప్స్ తయారీ సంస్థ. ఇది నికెల్ పూతతో స్టీల్ క్యాన్లు, లిథియం అయాన్ సెల్స్ కోసం క్యాప్స్ ను ఉత్పత్తి చేయనుంది. రూ.23 కోట్ల వ్యయంతో 6 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా 150 మందికి ఉపాధి కల్పించనుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ శ్రీమతి నిర్మలా జగ్గా రెడ్డి,ఎం.పి.డి.కె.అరుణ,స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, టి.జి. ఐ ఐ సి వి.సి.అండ్ ఎం.డి విష్ణువర్ధన్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెండవ రోజు కొనసాగిన బ్యాడ్మింటన్ పోటీలు

### - పరిశీలించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గత 23 సంవస్థారాల నుండి ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి పురుషుల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు స్థానిక సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ముమ్మరంగా జరుగుతున్న బ్యాట్మెంటన్ పోటీలను రెండో రోజు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తిలకించి క్రీడాకారులను అభినందించడం జరిగింది గత 22 సంవత్సరాలుగా సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నారమ్మ గారి నర్సిరెడ్డి శంకరమ్మ పేరుమీద ఈ పోటీలను నిర్వహించడం గర్వ కారణం అన్నారు ఈ సంవత్సరం మా మిత్రుడు బాదం పాండు అకాల మరణం చెందడంతో నర్సిరెడ్డి శంకరమ్మ గార్లతోపాటు బాదం పాండు స్మారక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ తో పాటు అధ్యక్షులు సత్యశిలారెడ్డి జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి మోహన్ రెడ్డి ఆవుల రమేష్ దామోదర్ రెడ్డి బాదం నరసింహ తిమ్మారెడ్డి లక్ష్మీకాంతరెడ్డి జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు సూర రవీందర్ గోవిందు రాందాస్ రవి చందర్ మనీ బలరాం నాగరాజు శ్రవణ్ నారాయణరెడ్డి లక్ష్మణ్ పాల్గొన్నారు

## బెల్లయ్య నాయక్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

### - జిల్లా ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు లింగం నాయక్




**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని కేంద్ర పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, మంత్రులకు జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లింగం నాయక్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడప్పటి నుండి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని గతంలోనూ రాజ్యసభ ఎంపీలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో లంబాడీలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. 30 సంవత్సరాలుగా లంబాడాలను జాగృతి పరుస్తూ, తెలంగాణ ఉద్యమంలో బెల్లయ్య నాయక్ కీలకంగా పాల్గొన్నారని తెలిపారు.బెల్లయ్య నాయక్ కు ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఇచ్చి లంబాడలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పట్టణ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ రవి నాయక్ , మండల ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తులసి రామ్, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రామచందర్ నాయక్, పట్టణ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ హరి నాయక్ పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం : మాజీ ఉప సర్పంచ్

**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని అయ్యవారిపల్లి గ్రామపంచాయతీలో హరిజన్ కవేల వెంకటమ్మ అనారోగ్యాలతో మృతి చెందడంతో ఆమె ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వలన కుటుంబీకులకు అంత్యక్రియల కోసం 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు అదేవిధంగానిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అదేవిధంగారైతు భీమాకు సంబంధించి అర్హత ఉంటే రైతు భరోసా పథకం తక్షణమే అందించడానికి కృషి చేస్తానని మాజి ఉప సర్పంచ్ హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రాజేందర్ రెడ్డి చందర్ నాయక్, రాఘవ రెడ్డి, గోపాల్ రెడ్డి శ్రీనివాస్ శెట్టి, విజయభాస్కర్ రెడ్డి తుకారం నాయక్, హరిజన్ రాజన్న, తదితరులు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి బెల్లయ్య నాయక్ కృషి ఎంతో చేశారు...!

### - కరుడు కట్టిన కాంగ్రెస్ వాది బెల్లయ్య నాయక్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

### - జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కో కన్వినర్ దశరథ్ నాయక్ డిమాండ్



**బాలానగర్ మేజర్ న్యూస్** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బెల్లయ్య నాయక్ ఎంతో కృషి చేశారని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పేరుపొందిన రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని కేంద్ర పార్టీ అధిష్టానానికి , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరియు మంత్రులకు జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కో కన్వినర్ దశరథ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో ఆదివాసి లంబాడీలు ఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి గెలిపియడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ఇంతకు ముందు రాజ్యసభ ఎంపీలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో లంబాడీలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. బెల్లయ్య నాయక్ ఎల్ హెచ్ పిఎస్‌ను స్థాపించి 30 సంవత్సరాలుగా లంబాడాలను జాగృతి పరుస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారని, ఆదివాసి కాంగ్రెస్ బాధ్యతలను నిర్వహిస్తూ నిరంతరం లంబాడి జాతినీ రాజకీయ చైతన్యం కల్పిస్తూ, లంబాడి గిరిజన జాతులకు కాంగ్రెస్ విధి విధానాలను తెలుపుతూ ముందుకు వెళ్తున్నారుని అందుకే బెల్లయ్య నాయక్ ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని దశరత్ నాయక్ ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు.

## శ్రీరంగాపురం రంగనాథ ఆలయంలో శ్రమదానం చేసిన ఎస్పీ

### - ఆలయ పవిత్రతను కాపాడుకుందాం జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆలయాలు,ప్రార్థన స్థలాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శనివారం రోజు ఉదయం జిల్లా ఎస్పీరావుల గిరిదర్ ఐపిఎస్ వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ ఆలయాన్ని సందర్శించి, పోలీసుసిబ్బంది, నిస్వార్థ స్వచ్ఛందసంస్థ సభ్యులు మరియు ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గుడి గోపురాలు, ప్రార్థన స్థలాలు, మన వారసత్వ సంపదలని పేర్కొన్నారు. దాదాపు నాలుగు వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల శ్రీరంగాపురం శ్రీరంగనాథ ఆలయాన్ని వనపర్తి సంస్థాన పాలకులు అష్ట భాష బహిరీ గోపాలరావు, నిర్మించగా రాణి శంకరమ్మ మరింత అభివృద్ధి పరిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకృతి సిద్ధంగా ఎంతో ఆహ్లాదకర వాతావరణం, పెద్ద జలాశయం, అద్భుత శిల్ప సంపద గల ఈ ఆలయం వనపర్తి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుందని ఆయన అన్నారు. త్వరలో రథోత్సవం, జాతర జరగబోతున్న ఈ ఆలయ క్షేత్రాన్ని భక్తులతో పాటు గ్రామస్తులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆలయ పవిత్రతను కాపాడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. దాదాపు నాలుగు గంటల పాటు పోలీసుసిబ్బంది, ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల ఆవరణంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ మరియు విస్తరాకులు వివిధ వ్యర్థాలను ఆయన శ్రమదానం చేసి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ. నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, రాజశేఖర్. కార్తీక్. కళ్యాణ్. అంజి. అరవింద్ . ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## పాలకులు మారిన గ్రామలలో ఎక్కడి సమస్యలు అక్కడే

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ .శ్రీనివాస్



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై శనివారం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పాలకులు ఎవరు మారిన సమస్యల పరిష్కారం మాత్రం జరగడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేకమంది నిరుపేదలు ఇండ్లులేక గుడిసెలలో దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని అలాగే ఉమ్మడి కుటుంబాలు చిన్న చిన్న ఇళ్ళలో జీవనం కొనసాగించడం చాలా కష్టంగా ఉన్నదని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మౌలిక వసతులైన తాగునీరు, వీధిలైట్లు, సిసి రోడ్లు, మురుగు కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధి మీద పెట్టిన దృష్టి పల్లెలపై పెట్టకపోవడం పాలకుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేదంటే సిపిఎం పార్టీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు మండలంలోని మంతటి, మల్కాపూర్, పుల్జాల తదితర గ్రామాలలో సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేశమాల శీను, నాగరాజ్ గౌడ్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హమ్మింగ్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవం




**పాలమూరు మేజర్ న్యూస్ :** హమ్మింగ్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని నేషనల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు వేదిక మీదకు ఆహ్వానించి అభినందించి జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందించారు. కరస్పాండెంట్ నవీన్ కుమార్ , ప్రిన్సిపల్ తేజోమయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చిన్నచిన్న పదాలతో ఉపన్యాసం చేసిన తీరు,దేశ భక్తి,జానపద, సినిమా పాటలతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. కార్యక్రమంలో గెలాక్సీ పాఠశాల, దక్ష పాఠశాల కరస్పాండెంట్ లు భాను ప్రకాష్, ఆంజనేయులు, హమ్మింగ్ బర్డ్స్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### - ఎస్టీయూ అధ్యక్షులు పర్వత్ రెడ్డి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ ) నాగర్ కర్నూల్ జిల్లా శాఖ జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రథమ కార్యవర్గ సమావేశానికి సంఘం మురళి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు యం పర్వత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించిన అనంతరం పర్వత్ రెడ్డి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, బకాయి డీఏలను ప్రకటించి, పిఆర్సి నివేదికను తెప్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా 2008 డీఎస్సీలో సెలెక్ట్ అయి ఇటీవల ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులను సంఘంలోకి ఆహ్వానించి వారిని సన్మానించనైనది ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్డే హనుమంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, అదరపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మారావు, రమేశ్ కన్వీనర్స్ అనిల్ కుమార్ రెడ్డి , ప్రభాకర్, రఘురాం రెడ్డి, జమీల్ అహ్మద్, వరప్రసాద్, మరియు మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా మహిళ దినోత్సవం

### - పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రామ్ రెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామమహిళా సంఘాల మహిళలలాకు హెల్త్ డిపార్ట్మెంట్ మహిళలలా కుఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా' 'నిర్వహించనైనది మహిళా సంఘాల మహిళలకు హెల్త్ డిపార్ట్మెంట్ మహిళలకు శాల్వతోసన్మానం చేశారు మహిళా శక్తిని గురించి, సమాజంలో మహిళాపాత్ర గురించి పాటలు, ఉపన్యాసాల రూపము నిర్వహించారు పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి ఏఈఓ నవీన్ కుమార్ రెడ్డి హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్ వి ఓ ఏ గన్నోజి రామాచారి గ్రామ సంఘం అధ్యక్షురాలు ముద్దుల రేణుక ఇందిరా మహిళా సంఘం అధ్యక్షురాలు చింత నాగలక్ష్మి మహిళలు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యాయాదవ్‌ని సన్మానించిన యువకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు నారాయణ పేట భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన కె.సత్యయాదవ్ ను మర్యాదగా పూర్వకంగా కలిసి సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా క్యాతన్ పల్లి గ్రామ కమిటీ సభ్యులు మరియు బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు మోనేష్ చారి, లాలప్ప, వెంకట్,శివరాములు,నారాయణ, పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అడ్డాకుల మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో శనివారం మహిళలు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల గ్రామపంచాయతీ తరఫున గ్రామ, మండల, జిల్లాస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి, మండల సమైఖ్య మహిళలు పాల్గొన్నారు

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఈద్గాన్ పల్లీ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ కె.బాసు రాథోడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ,సంద్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేసిన గ్రామ మహిళలు అన్ని రంగాల్లో అత్యంత అద్భుతంగా రాణిస్తున్నారనీ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రథమ దశలో మహిళలు ముందు వరుసలో ఉన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు విద్యాధికులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పాలమూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక మున్సిపాలిటీ ఆఫీసులో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ,మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానించడం చాలా గొప్ప విషయమని వారన్నారు. తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ మాట్లాడుతూ ,పట్టణ పౌరుల ఆరోగ్యాన్ని మరియు పరిశుభ్రతను కాపాడుటకు వేకువజాము నుండి మొదలుపెట్టి రాత్రి వరకు నిరంతరాయంగా కృషి చేస్తున్న పారిశుద్ధ్యకార్మికుల సేవలు వెలకట్టలేవని వారిని సన్మానించుకోవడం మనందరికీ గౌరవమని వారు అన్నారు. సమాజంలో చిట్టచివరి వారిని గుర్తించి వారిని గౌరవించడమే సంఘ ధ్యేయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు ,కోశాధికారి రాజమోహన్ రెడ్డి ,రాష్ట్ర బాధ్యులు శోభ ,కరుణాకర్ గౌడ్ ,గోపాల్ రెడ్డి ,లక్ష్మీనారాయణ ,నాగరాజ్ ,నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్, సుధీర్ ,అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఎన్సిసి మరియు మహిళా సాధికారత విభాగం సమన్వయంతో శనివారం స్టాఫ్ క్లబ్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,మహిళా శక్తి చాలా గొప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ వారు మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్, ఎన్సిసి సి టి ఓ సి హెచ్ రవళి, స్టాఫ్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, డబ్ల్యూ ఈ సి కన్వీనర్ వాసంతి,, అకాడమీక్ కోఆర్డినేటర్స్, వివిధ విభాగం అధిపతులు మహిళా ఉద్యోగులు అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

**బిజినపల్లి మేజర్ న్యూస్ :** నూతన ప్రపంచానికి పురుడు పోసింది మహిళేనని తన కవిత గానం ద్వారా మహిళ గురించి ఉపాధ్యాయుని సునీత ప్రతాప్ అద్భుతంగా వర్ణించారు. మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం నిర్వహించిన సమావేశంలో మహిళ గొప్పతనాన్ని ప్రకృతితో పోల్చి రమనీయంగా వర్ణించి చెప్పింది. తనజీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా సముద్రపు వలల వలె ఉచ్చాస్వనిశ్వాసుల వలె ఆటుపోటులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందన్నారు. మహిలో అద్భుతం మహిళనేనని మరో జీవికి జన్మనిచ్చే గొప్ప అవకాశం ఆడదానికే దక్కిందని కవిత గానంతో మహిళ గొప్పదనం వివరించారు. సునితప్రతాప్ కవిత గానంను అభినందించి ఎంఈఓ రఘునందన్ మెమోటో ను అందజేశారు. అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, తోటి ఉపాధ్యాయినులు వెంకటనరసమ్మ, కిరణ్మయి, అరుణకుమారి, శాంతమ్మ, స్నేహాలత తదితరులు ఉన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళామణులను ఘనంగా సత్కరించారు. మార్కెట్ చైర్ పర్సన్ గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి తోపాటు సిబ్బంది కట్టా అంజమ్మ, కావలి పార్వతమ్మ లను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ మాట్లాడుతూ సృష్టికి మూల కారణం మహిళ అని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్,డైరెక్టర్లు యం.శ్రీనివాసులు ,విష్ణువర్ధన్ రెడ్డి , ఎండీ ఫయాజ్,రంజిత్ రెడ్డి , మహేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధన్వాడ లో జరిగినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్షత విడనాడి మగ పిల్లలతో సమానంగా చూడాలని మరియు మహిళల హక్కులు సమాన అవకాశాలు కల్పనతోనే మహిళా సాధికారత సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. సమాజంలో మన హక్కులు మనం సాధించుట కొరకు ధైర్యంగా సమాజంతో పోరాడాలని తోటి మహిళా అధ్యాపకులకు మనోధైర్యాన్ని నింపింది. మహిళా అధ్యాపక బృందం మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు తల్లిదండ్రుల సహాయ -సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత మరియు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



















## వైభవంగా కోటిలింగేశ్వర స్వామివారికి ఆరుద్రోత్సవం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో శనివారం శివుని జన్మనక్షత్రం ఆరుద్రనక్షత్రం సందర్భంగా శ్రీకోటిలింగేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది. భక్తులు తమ స్వహస్తాలతో పదకొండు సార్లు అభిషేకం చేసి ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కి ముక్కులు సమర్పించుకున్నారు.

## జనసేన పార్టీ నూతన కమిటీ ఎంపిక



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో శనివారం జనసేన పార్టీ నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి వేద భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా పొబ్బతి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా కె. ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా వేద భాస్కర్, కోశాధికారిగా పెరమాల గోపి, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా బొగ్గు శ్రీకాంత్, పవన్, అఖిల్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులుగా నవీన్, వేణు, శ్రీకాంత్, శివ, హరి, వెంకటేష్, హరీష్ రెడ్డి, భాస్కర్, వేణు, ఈశ్వర్, పవన్, అజయ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతంకై కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని వేద భార్గవ్ తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : ఎంపీడీవో బ్రహ్మాచారి



**వంగూరు మేజర్ న్యూస్.** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపీడీవో బ్రహ్మాచారి అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను పాక్షికంగా కాకుండా సంపూర్ణంగా వినియోగించుకున్నప్పుడే మహిళా అభ్యుదయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. విద్యార్థినిలు ప్రభుత్వం కల్పించిన వసతులను ఉపయోగించుకొని భావిభారత నారీమణులుగా మారాలన్నారు. మండలంలో విద్యుక్త ధర్మంతో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్త చంద్రకళ అంగన్వాడీ టీచర్ అరుణ విద్యా వాలంటీరు బిపాషా కేజీబీవీ పాఠశాల టీచర్లు స్రవంతి స్వాతిలతో పాటు వంట మనిషి లక్ష్మమ్మను శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. దీంతోపాటు రంగాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీ మోహనాచార్య సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ఏపీవో శివశంకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. శనివారం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు, యుటిఎఫ్ నాయకురాలు సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కావ్య హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. 115 సంవత్సరాల క్రితం నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు, మహిళా దినోత్సవం అంటే వేడుక కాదని ఆరోజు ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ఓటు హక్కు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాల కోసం పోరాడి సాధించుకున్న హక్కుల దినమే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని న్యాయ మూర్తులు తెలిపారు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలున్నప్పటికీ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఉన్న చట్టాలను ఉపయోగించుకొని మహిళలు ధైర్యంగా సమస్యలు ఎదుర్కోవాలని న్యాయమూర్తులు సూచించారు, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో డాక్టర్లను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు శ్రామిక మహిళ విభాగం నాయకురాలు అలివేల, రపిక, స్వప్న, ఐద్వా నాయకురాలు జి. గున్నమ్మ, పద్మ, యుటిఎఫ్ నాయకురాలు ప్రసన్న, సమీనా, అంజలి, బాలమని, పద్మ, జెన్కో ఏఈ ప్రగతి, యూటీఎఫ్ –ఎఫ్డబ్ల్యూఎఫ్ నాయకులు చిన్నయ్య, జిల్లా కార్యదర్శి నెహ్రూ ప్రసాద్,శశికళ దేవి వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి, పరశురాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటయ్య, ప్రజానాట్యమండలి కన్వీనర్ బి. జగన్ తదితరులు ఉన్నారు.

# జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవాలి

## - తెలంగాణ రాష్ట్ర మొదటి కమర్షియల్ మహిళా పైలట్ సంజన తడకంటి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తమ వ్యక్తిగత మరియు వృత్తిపర జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవాలని తెలంగాణ రాష్ట్ర మొదటి కమర్షియల్ పైలట్ సంజన తడకంటి పేర్కొన్నారు. శనివారం పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు అధ్యక్షతన జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డితో కలిసి సంజన పాల్గొన్నారు.ఈసందర్భంగా సంజన మాట్లాడుతూ తన తల్లి ప్రోత్సాహం తనకెంతో ఉపయోగపడిందని ఆమె ప్రోత్సాహంతోనే నాటి ప్రభుత్వ సహకారంతో పైలట్ శిక్షణ పూర్తి చేశానని, మన లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గృహిణిగా ఉండే మహిళ మరింత బాధ్యతతో తన కుటుంబ పురోగతికి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, నేడు ఒక పక్క ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని చూసుకోవడం కష్టమైనప్పటికీ మహిళలు రాణిస్తున్నారని కొనియాడారు. పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ,మహిళలు క్రమశిక్షణ కు మారుపేరు అనీ, మహిళలు ఏ రంగాన్ని ఎంచుకున్నా ఆరంగంలో పురుషులకు మించి అంకితభావంతో పనిచేస్తూ రాణిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులలో మహిళలు తమ నిబద్ధతతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. అనంతరం 55 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్, వాగ్దేవి విద్యాసంస్థల అధినేత విజేత వెంకటరెడ్డి,పీఆర్టీయూ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, భూపతిసింగ్, జైపాల్ రెడ్డి, కెంచె రఘు, మల్లికార్జున్, అనురాధ, సరోజ, కవిత, నారాయణమ్మ, అన్నపూర్ణ, సుమలత, ఆర్షియా సమీర్, భ్రమరాంబ, శాంత, బీసీ సంక్షేమ శాఖ పర్యవేక్షణ అధికారి విజయలక్ష్మి, జీ.హెచ్.ఎం లు వెంకటేశ్వరమ్మ, వెంకటమ్మ, జయశ్రీ, శ్రావణి, సత్యమ్మ, శ్వేత, దండు రాఘవ, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శివానంద్, పురేందర్, పర్వతాలు, మనోహర్, రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** మహిళలకు హక్కుల కల్పన సమానత్వం, మహిళా సాధికారత వల్లనే సమాజ పురోభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు లింగాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లింగాల అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ అంగన్వాడి టీచర్లు రాధ, సువర్ణ, స్వర్ణలత, కలమ్మలకు సన్మానించారు. సూపర్వైజర్ గిరిజాతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడుతున్నాయని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు పట్ల ఇంకా కొనసాగుతున్న వివక్షత తొలగి పోవాలన్నారు. ఇంటి నుండే మహిళలు, ఆడపిల్లల పట్ల వివక్షత విడనాడి మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చూడాలన్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీస్ సిబ్బందికి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్ష, గృహ హింసలను అధిగమించాలని అందుకు చదువు ఒకటే మార్గమని మహిళల్లో అక్షరాస్యత శాతం పెంచాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు,నియోజకవర్గ గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పార్టీ నాయకులు ఉల్లం గొండ్ల రాజు, పద్మన్న పల్లి చిత్రాసేనారెడ్డి, మహేష్ మునేష్,గుత్తి వెంకటయ్య కురువ శ్రీశైలం, రాజేష్,, కావేటి తరుణ్, హరితేజ గౌడ్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి చైర్మన్ బీరం మాధవరెడ్డి

**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ఉమామహేశ్వర దేవస్థానం భోగామహే శ్వరంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ నెల 10 వ తేదీ నాడు ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన శివుడి విగ్రహానికి శంకుస్థాపన చేయనున్నారు, ఈ కార్యక్రమానికి ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి చైర్మన్ భీరం మాధవ్ రెడ్డి ఈఓ శ్రీనివాసులు పాలకమండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు రానున్న రోజుల్లో భోగ మహేశ్వరంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
9 మార్చి 2025

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు సి.బి.ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ వారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల వసతి గృహంలో ఉపాధ్యాయినీలకు మరియు స్థానిక ఎస్సై రమాదేవికి నేతలు శాలువా కప్పి సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**ఘనంగాతెలకపల్లి ఎంఆర్సి లో మహిళా దినోత్సవం**

**మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల సహకారంతో “అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా”నిర్వహించనైనది. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు మహిళా శక్తిని గురించి, సమాజంలో మహిళాపాత్ర గురించి పాటలు, ఉపన్యాసాల రూపములో వివరించారు. సమావేశంలో పాల్గొన్న 15 మంది మహిళా ఉపాధ్యాయినులను శాలువా, మెమెంటోలతో సత్కారించ డమైనది. సమావేశంలో, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల లాఉపాధ్యాయలు సంఘాల నాయకులు, ఎం ఆర్ సి బృందం పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని కేజీటి పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుంద్రాది రాజేష్ గౌడ్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి మతిన్ శాలువా కపి సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు

**అమరచింత, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నెలో మహిళలు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు హాజరై మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. మహిళా సాధికారతకై మహిళలందరూ చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళ దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు కేకుకట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

**ఐద్వా టిపిఎస్కే ఆధ్వర్యంలో**

**పాలమూరు మేజర్ న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మరియు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టి పి ఎస్ కే) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక స్కౌట్ సెండ్ గైడ్స్ భవనంలో సాంస్కృతిక ఉత్సవాలు (మాట పాట ఆట) లతో ఘనంగా నిర్వహించి అనంతరం ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఐద్వా,టిపిఎస్కే కార్యదర్శులు **పద్మ, వీ.కురుమూర్తి ఆధ్వర్యంలో** జరిగిన కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ హెచ్ఓడి మాలతి, రైతు సంఘం నాయకులు ఏ.రాములు, సిఐటియు నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడారు. రిటైర్డ్ గజిటెడ్ హెడ్మాస్టర్ రామదాసు యూటీఎఫ్ నాయకులు సుదర్శన్,ఖాదరయ్య,శ్యామ్, ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, నంద్,పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి రామ్,టి పి ఎస్ కే నాయకులు బాలచంద్రుడు కురుమయ్య మహిళలు పాల్గొన్నారు.

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో సురవరం వెంకట్రామారెడ్డి భవన్ ఎదుట మహిళా సమాఖ్య జెండాను ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొండికంటి పద్మావతి ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రముఖ విద్యావేత్త, జ్ఞాన భారతి విద్యాసంస్థ అధినేత కిరణ్మయి పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, పురుషులతో సమానంగా ఎదగాలని ఎక్కడ వివక్ష ఎదురైనా ధైర్యంగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్,ట్రస్మా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జ్ఞాన భారతి, లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.సురేష్, సామాజిక కార్యకర్త శ్యామల,భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.భార్గవి,జిల్లా ప్రధాన కార్యదర్శి కే.పద్మావతి,పట్టణ కార్యదర్శి పి ఇందిర,ఆశ,వనపర్తి జిల్లా కార్యదర్శి జి గీతమ్మ,మాధవి,ప్రజా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో :** యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మాలవి పాల్గొని మాట్లాడారు. ఆచారాలు, సంప్రదాయాల ముసుగులో మహిళలను అణచి వేస్తున్నారని, హక్కులకు భంగం కలిగిస్తున్నారని, మహిళలంటే పిల్లలను కనే యంత్రాలుగా మాత్రమే సమాజం చూస్తున్నదని, ఇట్టి వివక్ష పోవాలని,అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, ఎన్ వెంకటేష్, సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య,జయంతి, అర్చన, కనకమ్మ, పి రాధ, ఇందిర, శోభ, ఎం.రాధ, సునీత, హేమలత, నాగలక్ష్మి, పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ ఇందిరా దేవి అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి,బహుమతులు ఇవ్వడంతో పాటు మహిళలు అందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,ఫోరం అధ్యక్షులు చిగుళ్లపల్లి నరసింహులు,ఫోరం ప్రధాన కార్యదర్శి చౌదరి వెంకటేశ్వరప్ప, వేణునాథం, శివస్వామి, పండర్నాథ్, అబ్దుల్లాతీఫ్, పిల్లి యాదయ్య,రామచంద్రయ్య పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శనివారం వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో మహిళా దినోత్సవ ఉత్సవాలు జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. ఎన్. శ్రీనివాస్ పాల్గొని ముఖ్యమంత్రిని కలిసి విశ్వవిద్యాలయ అభివృద్ధి గురించి చర్చించారు. ఇంజనీరింగ్ మరియు లా కళాశాలల ప్రారంభోత్సవం, బోధన మరియు బోధనేతర ఖాళీలు భర్తీ, అదనపు పోస్టుల మంజూరు, పి జి సెంటర్ వనపర్తిలో బాలుర మరియు బాలికల వసతి గృహాల ఏర్పాటు, విశ్వవిద్యాలయ అభివృద్ధి నిధుల మంజూరు, ఫీ రియంబర్స్మెంట్ తదితర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి వీసీ శ్రీనివాస్ తీసుకెళ్లారు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,మంత్రులు జూపల్లి కృష్ణారావు ,పొన్నం ప్రభాకర్ ,అనసూయ సీతక్క ,కొండ సురేఖ ,చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఐఏఎస్ ,సెక్రటరీ ఎడ్యుకేషన్ డా. యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

**సమాజానికి దిక్సూచి మహిళలు -నారాయణమ్మ మాజి కౌన్సిలర్ కాకర్ల**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్** సమాజానికి దిక్సూచిమహిళలు అని మహిళలను గౌరవించాలని అన్ని రంగాల్లో మహిళకు సమూచిత న్యాయం కల్పించాలని మాజి కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమాయ్య అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా సింగర్ బేస్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహిళలను పూల మాల శాలువ సత్కరించి మిఠాయి డబ్బాలను అందించారు ఈసందర్భంగా కాకర్ల నారాయణ మ్మ మాట్లాడుతు పదివి ఉన్న లేకున్నా నిరంతరం సైనికునిలా మీ సమస్యలను తన సమస్యగా భావించి పరిస్కారం అయ్యేవరకు పోరాడతానని పదవి ముఖ్యం కాదని ప్రజసేవా పరమార్థమని అన్నారు ఈకార్య క్రమంలో కాంబ్లె సుమిత్ర బాయి కోస్గి సరోజనమ్మ సద్గునమ్మ కెంచి సాంతమ్మా అంబుబాయి నర్సమ్మ నిర్మల తారబాయి అనంతమ్మ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు





















# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళ వర్కర్స్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహాగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎ. మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి మాజీ కౌన్సిలర్లు జగ్గాలి రాములు,యం.డి.అన్వర్ హుసేన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల.శంకర్,యం.డీ మన్నాన్, ఎలిగండ్ల బాలప్ప, కేటీఆర్ మక్తల్ నియోజకవర్గ యువసేన కన్వీనర్ యన్.బి నాయుడు, బిఆర్ఎస్ యువ నాయకులు జుట్ల.సాగర్,యం.డి సాదిక్,ఉప్పరి రఘు,అశోక్ కుమార్, ఉప్పరి రాజు, కుర్వ అంజప్ప,ఉప్పరి సూరి,ఉప్పరి రాజు పాల్గొన్నారు.

**మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం-స్టేట్ టీచర్స్ యూనియన్**

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ ) నాగర్ కర్నూల్ జిల్లా శాఖ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల యందు నాగర్ కర్నూల్ జిల్లా శాఖ మహిళా ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యస్ మురళి, కొత్త శ్రీధర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. వారి కి మహిళా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం కన్వీనర్ మాధవి,కో కన్వీనర్ వజ్రమ్మ ,సరళ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ను ఉద్దేశించి పర్వత్ రెడ్డి ప్రసంగిస్తూ గత ఏడున్నర దశాబ్దాలుగా దేశంలో స్త్రీలకు పురుషులకు సమాన హోదా కల్పించే ఎన్నో ప్రణాళికలు రూపొందించబడ్డాయని, వాటిని అందిపుచ్చుకుంటూ కొంత పురోగతిని ఆధునిక స్త్రీ సాధించినప్పటికీ ఇంకా చాలా ప్రాంతాలలో గతకాలపు పి త్రు స్వామ్య వ్యవస్థ ఆధిపత్య ధోరణి తగ్గలేదని రాజ్యాంగ ఫలాలు వచ్చినా పూర్తిగా పొందలేకున్నారని అన్నారు .పురుషుడుతో సమానంగా కుటుంబంలో ఆర్థిక పాత్ర పోషిస్తున్న స్త్రీలు మగవారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఎదురౌతున్న రకరకాల సవాళ్లను అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారని ఇది గమనించిన ప్రభుత్వం 2001ని మహిళా సాధికారత సంవత్సరంగా ప్రకటించింది. ఫలితంగా వివిధ రకాల చట్టాలు మహిళల పురోభివృద్ధికి రూపొందించబడ్డాయి కనుక ఆధునిక మహిళ తన సామాజిక భావోద్వేగ సాంస్కృతిక, ఆర్థిక అవసరాలను సంతృప్తి పరచుకునేందుకు సాధికార దృక్పథంతో ముందుకు సాగాలని, స్త్రీ పట్ల పురుషుడు తన దృక్పథం లోనూ మంచి మార్పు రావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సృజన, వేదవతి, స్వరూప, సరళ, మణి, ఇష్రత్ బేగం, యాదమ్మ, సుజాత, పద్మలతా రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల జిల్లా సంఘం కార్యాలయం లో శనివారం రాధాకృష్ణ సేవాసదనం ఆవరణలో మహిళా మహిళాను సత్కరించడం జరిగినది కార్యక్రమంలో విశ్రాంత జడ్ పి సీఈవో నాగమణి, విశ్రాంత ఎంపిడివో ప్రమీలమ్మ, విశ్రాంత ఉపాధ్యాయిని శారదమ్మ ల ను సత్కరించడం జరిగినది. కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు జె రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో పయనిస్తున్నారని అన్ని రంగాలలో వారి యొక్క ప్రాతినిధ్యం గతంలో కంటే మెరుగైనప్పటికీ ఇంకా వివక్ష కొనసాగుతుందని వారికి ఇచ్చిన రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అందజేసి వారి యొక్క భాగస్వామ్యాన్ని మగవారితో సమానంగా తెచ్చి ఉపయోగించుకున్న రోజు మహిళా మణులు అందరికీ న్యాయం జరుగుతుందని, ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు నడయాడతారని, ఎక్కడ మహిళలను అవమానిస్తారో అక్కడి పనులన్నీ నిష్ఫలాలు అవుతాయని అంటుంది మన సంస్కృతి, దాన్ని అర్థం చేసుకుని ఆచరించడం అందరి కర్తవ్యం అని తెలిపినారు, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కోశాధికారి వెంకటశెట్టి,వార్డెన్ చెన్నయ్య,పాండు, పాండురంగయ్య ,ప్రభాకర్, వేణుగోపాల్, రాములు, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్:** కెవిపిఎస్ ఆధ్వర్యంలో: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కాలేజీ గర్ల్స్ హాస్టల్స్‌లో మహిళలు – సమస్యలు, పరిష్కార మార్గాలు అంశంపై సెమినార్ నిర్వహించారు. పాలమూరు యూనివర్సిటీ, హెచ్ఓడి ఇంగ్లీష్ డిపార్ట్మెంట్, డాక్టర్ మాళవి జెర్రిపోతుల పాల్గొని మాట్లాడుతూ, సమాజంలో మహిళలు సగభాగం, కావున మహిళలు చదువు ఉద్యోగాలు మాత్రమే కాకుండా, అన్ని రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ హెచ్ డబ్ల్యూ, మాధవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, నాయకులు మనోహర్, పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బత్తిని రాము హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో: మహబూబ్నగర్ రూరల్ మండలం మాచన్పల్లిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆ సంఘం ఉప అధ్యక్ష కార్యదర్శులు, హనుమంతు, కడియాల మోహన్ మాట్లాడారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామ సంఘం అధ్యక్షులు మమతా, వీవోఏలు రాజాలక్ష్మి, లక్ష్మి, చెంద్రమ్మ పాల్గొన్నారు




















**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో:** 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో శ్రామిక మహిళల ఉద్యోగినులతో కలిసి పురుషాధిక్య భావజాలం నశించాలని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ సమత కేక్ కటింగ్ చేసి, ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. శ్రామిక మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సురేష్, గోపాల్ నాయక్, కోటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, దేవానంద్,మొగులయ్య, ఆర్ ఎం ఓ డాక్టర్ సమత,నర్సింగ్ ఆఫీసర్ శ్రావణి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

**మహనీయుల శోభయాత్ర ఆధ్వర్యంలో** మహిళలకు సన్మానం : బహుజన మహనీయుల శోభాయాత్ర ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బీసీ కమ్యూనిటీ హాల్ లో 1టౌన్,2 టౌన్ ఎస్ఐ లు శైలజ,సాయినిర్మల, ఇతర మహిళా అధికారులు ఉద్యోగులను పూలమాలలు శాలువులతో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పాతూరు రమేష్, పద్మజ, మాజీ కౌన్సిలర్ లక్ష్మి, సిఐడి ఎస్సై పద్మ , రాణి, ఏఎస్ఐ చక్రి,ఎక్స్ ఎంపీపీ, పార్వతమ్మ, సాజిత సికిందర్ బిజెపి జిల్లా మహిళా మోక్ష సెక్రటరీ యాదమ్మ, డాక్టర్ సౌమ్యశ్రీ సింగిరెడ్డి, సింగిరెడ్డి పరమేశ్వర్ పాల్గొన్నారు.

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో.** 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో శ్రామిక మహిళల ఉద్యోగినులతో కలిసి పురుషాధిక్య భావజాలం నశించాలని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ సమత కేక్ కటింగ్ చేసి, ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. శ్రామిక మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సురేష్, గోపాల్ నాయక్, కోటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, దేవానంద్,మొగులయ్య, ఆర్ ఎం ఓ డాక్టర్ సమత,నర్సింగ్ ఆఫీసర్ శ్రావణి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

**మహిళా సాధికారికతోనే సమాజ అబివృది జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీమహిళ పోలీసుఅధికారులకు మరియు సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు పలురంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి గారు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు బయటకు రానికాలంలో రుద్రమదేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరాగాంధీ గారు దేశాన్ని పాలించారని అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలోశాంతి భద్రతల విషయంలో ఎస్సై నుండి హోమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమవిధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పి ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, షీ టీమ్ ఎస్సై, అంజద్, శిక్షణ ఎస్సైలు, హిమబిందు, దివ్యశ్రీ,, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, మరియు సిబ్బంది, మహిళ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మండల కేంద్రంలోని కల్వకుర్తి – జడ్చర్ల ప్రధాన రహదారిపై బాధిత కుటుంబ సభ్యులు శనివారం ధర్నా చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యులు చేపట్టిన ధర్నాకు అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మృతుడి బంధువులు మాట్లాడుతూ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ నివాసి యగు నిరుపేద కుటుంబానికి చెందిన గువ్వ చిన్న వెంకటయ్య (54) శుక్రవారం రాత్రి కల్వకుర్తి–జడ్చర్ల ప్రధాన రహదారిపై కాలినడకన స్వగ్రామం వెళుతున్న క్రమంలో బైకు బలంగా ఢీ కొట్టడంతో మృతి చెందాడు. మృతుడి కి భార్య తెరపోగు పద్మ, కుమారుడు, కూతురు ఉన్నారు. కూలి చేస్తే తప్ప డొక్కాడని బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఎసై కృష్ణదేవ ధర్నా వద్దకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో మృతుడి కుటుంబ సభ్యులు నాయకులు హరీష్, జంగారెడ్డి, ఆంజనేయులు, సుజీవన్ రెడ్డి, లాలయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రతినిధుల చిత్రపటాలకు పాలాభిషేకం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి 45 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు కావడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలమూరు చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజా నర్సింహా, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వంద పడకల ఆసుపత్రి కల నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, మబ్బు రామరాజు, గోరటి శ్రీనివాసులు, రవీందర్, చిన్న, బాలు నాయక్, రమాకాంత్ రెడ్డి, రేష్మ, శ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సాబెర్, నాని యాదవ్, రావుల కేశవులు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పెరుమాళ్ళ శ్రీశైలం(జిల్లెల్ల) మహేందర్, పరశురామ్ తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం లక్ష రూపాయల నగదు. బియ్యం. దుస్తులు. వంట సామాగ్రి దగ్ధం

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్వాల గ్రామంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరీ గుడిసె దగ్ధం అయింది.. గొల్ల నక్క అంజనమ్మ బ్రతుకు దేరువు కోసం గ్రామంలో మేకలను పెంచుతూ కూలినాలి చేసుకుంటూ



జీవనం సాగిస్తుంది శనివారం పెబ్బేరు సంతకు వెళ్లి మరికొన్ని మేకలు తెచ్చుకుందామని గ్రామంలోని ఓ వ్యక్తి దగ్గర లక్ష రూపాయల అప్పు తెచ్చుకున్నది.. మధ్యాహ్నం వరకు మేకలను మేపుకొని వచ్చి పెబ్బేరు సంతకు వెళ్దామని ఇంటికి రాగా అప్పటికే గుడిసెలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని బాధితురాలు నక్క అంజనమ్మ తెలిపారు.. మంటలను ఆర్పే ప్రయత్నం చేసిన చాలాసేపటి వరకు మాటలు అదుపులోకి రాలేదు. తర్వాత ఇంట్లోకి వెళ్లి చూడగా దాదాపు లక్ష రూపాయల నగదు వంట సామాగ్రి. బియ్యం. దుస్తువులు పూర్తిగా కాలిపోయాయని బాధితురాలు వాపోయింది. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆమె ఎమ్మెల్యే మెగా రెడ్డి. తాసిల్దార్ ను కోరింది.. గ్రామానికి చెందిన కొందరు తక్షణ సాయంగా బియ్యం కొంత ఆర్థిక సహాయాన్ని బాధితురాలికి అందజేశారు

## ఘనంగా మహిళల దినోత్సవం

**గద్వాల మేజర్‌న్యూస్:** అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం నందు శనివారం మహిళా దినోత్సవం వేడుకలు బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు గంజిపేట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల ,హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై,కళాశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని బాసు శ్యామల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్, వీరేష్ గౌడ్,ఆకే పోగు రాజు, గంగాధర్, ప్రవీణ్, వెంకటేష్, మన్యం, ఉరుకుందు, కామేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

***37 వార్డ్ లో కుట్టు మిషన్ పంపిణీ.***

గద్వాల మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని 37 వ వార్డుల్లో లో కుట్టుమిషన్ ను పంపిణీ చేయడం జరిగింది బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిత్తారి కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం కృషితో ఎదగాలని వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలని భర్తతో పాటు కుటుంబాని ఆర్థికంగా అండగా నిలబడాలని సదుద్దేశంతో మహిళకు కుట్టుమిషన్ ను వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణవేణిరామాంజనేయులు పట్టణ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ రజక జయశ్రీ బీజేపీ నాయకులు ఢిల్లీ వాలా కృష్ణ, రజక నర్సింహులు ,గీతారెడ్డి పాల్గొన్నారు.

***జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో***

**గద్వాల మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించు కుని గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్ నందు జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం వేడుకలకు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు హాజరై,వాల్మీకి ఉద్యోగ సంఘం మరియు మహిళాలతో కలిసి మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. అంతకుముందు, మహిళలతో కలిసి,వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం మహిళాలకు మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం వేడుకలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీపడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్త్రీలు స్వయంకృషితో ఏ రంగంలోనైనా రాణించగలరని తెలియజేశారు. అనంతరం, జిల్లా వాల్మీకి మహిళా ఉద్యోగులకు మెమొంట్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం మరియు జిల్లా వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ పాఠశాలలో ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్ లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి మరియు ప్రియాంక మహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు క్రితమైన సృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఆటలలో గెలిచిన మహిళా మణులకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి మరియు ప్రియాంక కురువ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది

***కృష్ణ గోకులం పాఠశాల లో***

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సమాజంలో మహిళను గౌరవించాలని మహిళా సాధికారిత కోసం













మహిళాలకు చదువు ఎంతో ఉపాయోగపడి పలు రంగాల్లో పురుషులకు సమానంగా రాణించడం అభినందనీయం అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చేర్మెన్ కె సుదర్శన్ రెడ్డి పతంజలి యోగ సమితి మహిళా సభ్యురాలు రాణి లాహెూటి అన్నారు శనివారం కృష్ణ గోకులం పాఠశాల లో ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ ను కట్ చేసి మహిళా ఉపాధ్యాయులతోపాటు ఆయా స్వీపర్ లను శాలువ తోసత్కరించి జ్ఞాపికలను అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉమాదేవి, సంపత్ ధరక్ ప్రిన్సిపాల్ హనీష్ రాంరెడ్డి కృష్ణ వేణి శ్వేత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి దంపతులవివాహ వార్షికోత్సవం



**కోయిల కొండ మేజర్ న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని మండల కేంద్రమైన కోయిలకొండవివేకానంద చౌరస్తాలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు మండల కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఎమ్మెల్యే కోయిలకొండ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రవి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ ,నాయకులు సత్యపాల్ రెడ్డి,పిట్ల శేఖర్ , రాము నాయక్ , సంపత్ కుమార్ ,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్,ఖాజా నవాజ్ ,గౌస్ ,నాగరాజు ,రామస్వామి , గార్లపాడుమల్లి కార్జున్ గౌడ్ ,తా ర్య నాయక్ ,విటల్ నాయక్ , కమ్మరి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆదర్శంగా నిలవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళా పోలీసులు తమ విధి నిర్వహణలో గొప్పగా రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలిపారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నారాయ ణపేట జిల్లాలో ఉన్న మహిళ పోలీసులు, డిపిఒ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ తో శనివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళ పోలీసులచే కేక్ కట్ చేయించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడు తూ ప్రస్తుత రోజుల్లో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని, మహిళలకు ఓర్పు, సహ నం, పట్టుదల ఎక్కువ అని ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురు షులతో పోటీపడి ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో జిల్లా పోలీస్ శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇంట్లో మహిళ బాగా చదివితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం మహిళ లు ఇంట్లో పని చేస్తూ కూడా తమ విధి నిర్వహణలో రాణి స్తున్నారని చెప్పారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మహిళా పోలీ సులకు విధి నిర్వహణలో ఉన్నప్పుడు గాని పోలీస్ స్టేషన్లో గాని పని చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నా యా అని అడిగి తెలుసు కున్నారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పరి ధిలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఉంది అని అందులో కంప్లైంట్ చేయ వచ్చని మహిళా పోలీసులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ ఎన్ లింగ య్య,ఆర్ ఐ. నరసింహ, మహిళ ఎస్సైలు స్వాతి, సునిత, రేవతి, గాయత్రి, మహిళ పోలీసులు తది తరులు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతదేహం లభ్యం
### - హాస్పిటల్లో వైద్యం కోసం వచ్చి తప్పిపోయిన జుట్టు కుర్మయ్య.

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు జగత్ పల్లి గ్రామ శివారులో ఫారెస్ట్ భూమి సమీపంలో గల గొల్ల నాగన్న భూమి లో గుట్ట దగ్గర ఒక గుర్తు తెలియని మగ మనిషి శవం ఉందని పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు సంఘటన స్థలం కి వెళ్లి చూడగా ఒక మగ మనిషి శవం ఉన్నదని వయసు అందజా 60 సంవత్సరాలు ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చి సంఘటన చుట్టుపక్కల వెతకగా ఒక తెల్లని చొక్కా కనిపించింది అందులో ఒక ఫోన్ నెంబర్ రాసిన చీటి కనిపించ గా ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా మృతుడు తనకి పెద్దనాన్న అవుతాడని అతని పేరు జుట్టు కుర్మయ్య, నివాసం ఎదుట్ల గ్రామం, గోపాలపేట మండలం అని చెప్పి మృతుని కొడుకు శ్రీనివాస్ ఫోన్ నెంబర్ ఇవ్వగ అతని కి మృతుని ఫోటోలు వాట్సప్ కు పంపగా తన తండ్రి అని నిర్ధారణకు వచ్చాడు ఫిబ్రవరి 24న వనపర్తి గవర్నమెంట్ హాస్పటల్ చికిత్స నిమిత్తం వచ్చి మతి స్థిమితం సరిగా లేక తప్పిపోయినాడు అప్పటి నుంచి వెతుకుతున్నాము అని చెప్పారు. మృతిని కుమారుడు శ్రీను పిర్యాదు మేరకు అనుమానస్పద మృతి క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# గద్వాల ఎమ్మెల్యేగా కొనసాగడం అనైతికం

### - ఏ పార్టీలో ఉన్నాడో క్లారిటీ లేని ఎమ్మెల్యే బండ్ల
### - ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా ప్రజలకు మహిళలకు, నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక, అభ్యున్నతికై మనమందరం అండగా నిలబడాలని ఆయన కోరారు. నిన్న గద్వాలలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో వేసిన ఫ్లెక్సీలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటో వేయడం జరిగిందని, నిన్న జరిగినటువంటి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కానప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే ఆహ్వానంతో ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారని తెలిపారు. గత నెలల్లో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, నా ఫోటోను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యానర్ లో వాడుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో సంతకం లేకుండా ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, నిన్న జరిగినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు స్వయంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వేసిన ఫ్లెక్సీలో ఒకవైపు ముఖ్యమంత్రి మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటో వేయడం జరిగిందని, మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారిక కార్యక్రమం లేకున్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర సొంతంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారని జిల్లా ప్రజలకు గుర్తు చేశారు. ముఖ్యంగా గద్వాల జిల్లా ప్రజలు ఎవరు ఏమి చేయరనే ఉద్దేశంతో ప్రజలను మభ్యపెడుతూ, అధికారం,డబ్బు బలం ఉందన్న అహంకార ధోరణితో గద్వాల ఎమ్మెల్యే మూర?త్వంగా ప్రవర్తిస్తున్నారని, ఎమ్మెల్యే దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఒక వైపేమో నేను కాంగ్రెస్ పార్టీలో లేను, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని, ఆయనే స్వయంగా ప్రకటనలు చేస్తూ, నా అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటే మరి ఇప్పుడు స్వయానా మీ సతీమణి బండ్ల జ్యోతి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు, ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటో వేశారని మరి ఇప్పుడు మీ సతీమణి బండ్ల జ్యోతి పై ఫిర్యాదు చేస్తారా? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో లేను బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని ప్రకటనలు చేస్తున్న ఎమ్మెల్యే మాటలన్నీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమర్థిస్తున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా అధికారిక పార్టీలో లేని గద్వాల ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణమేంటో బహిరంగంగా సమాధానం చెప్పాలని కోరారు. మాయమాటలతో బూటకపు రాజకీయాలతో ప్రజలను వాడుకోవద్దని, బిఆర్ఎస్ పార్టీ వేసిన పార్టీ ఫిరాయింపు కేసులో తప్పించుకోవడానికి గద్వాల ఎమ్మెల్యే నాటకం ఆడుతున్నాడని రాబోయే ఉపఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జిల్లా ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన సిపిఐ

### - శ్రామిక మహిళల పోరాటం తోనే హక్కులు ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శ్రామిక మహిళల పోరాటం తోనే మహిళలకు హక్కులు వచ్చాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీగా పనిచేసిన కళావతమ్మను మహిళా నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం పలు దేశాల్లో కారా?నాలు, షాపుల్లో పనిచేసే శ్రామిక మహిళలు ఓటు హక్కు కోసం, 8 గంటల పరిధిలో కోసం, సమాన వేతనం కోసం అనేక ఏళ్లుగా పోరాటం సాగించి విజయం సాధించారన్నారు. 1975 మార్చి 8ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచినా నేటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. 8 గంటల పని దినం సాధించుకున్నా, మళ్లీ 12 గంటలకు పెంచాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత లేదన్నారు. హత్యలు అత్యాచారాలు వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మహిళా సాధికారికత కోసం మహిళలు పోరాడాలని అందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మహిళల హక్కుల కోసం జరిగిన ప్రపంచ పోరాటాలు, విజయాలను వివరించారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, కల్పన నాయకులు శ్రీదేవి, చెన్నమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, జయశ్రీ, సుమిత్ర, లావణ్య, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత
### - మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ - యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్



**గద్వాల మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ముఖ్య అతిధులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగ శిరోమణి,టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ హాజరై పట్టణ మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన వేదికపై అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి,కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించి చీరాల పంపిణీ చేసి వారి సేవలను జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత కొనియాడారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని,ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని, మహిళలు అన్ని రంగాల్లో పురుష లతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురి అవుతూనే ఉన్నారని సరిత తెలిపారు. మహిళలు మరింత శక్తి వంచన లేకుండా కృషి చేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా మాజీ కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, శరద సురేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్,జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్, లత్తీపురం వెంకట్రామిరెడ్డి,కోటేష్, పటేల్ శ్రీనివాసులు,మాల మహనాడు శ్రీనివాసులు,టిఎన్ఆర్ జగదీష్, పెదొడ్డి రామకృష్ణ, సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్, జగదీష్, రవి,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఓబులోనిపల్లి పరుష, ఆంజనేయులు, రంజిత్,మధు తదితరులు ఉన్నారు.

## పడకేసిన పారిశుధ్యం సమ్మెలో కార్మికులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేయడంతో వీధులు చెత్తాచెదారంతో పేరుకుపోయింది గ్రామపంచాయతీ లో 18 మంది కార్మికులు పనిచేస్తున్నారు అయితే నాలుగు నెలల నుండి వేతనాలు అందకపోవడంతోసమ్మెలో ఉన్నారు దీంతో గ్రామంలో చెత్తాచెదాలని తోపాటు మురికి కాలువలు అపరిశుభ్రంగా మారాయి ప్రతి బుధవారం బస్టాండ్ దగ్గర వారం సంత జరగడంతో వీధుల్లో వదిలిపెట్టిన ఆకుకూరలు కూరగాయలు చెత్త అలాగే ఉండిపోయాయి వాటిని కార్మికులు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికి వచ్చి ఇళ్లల్లో ఉన్న చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకొని వెళ్లేవారని సమ్మెలో ఉండి రాకపోవడంతో ఇళ్లలోనే చెత్త అలాగే ఉండి పోయిందని మహిళలు తెలిపారు చెత్తాచెదారం తొ మురికి కాలువలు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతూ దోమలు పెరిగిపోయాయని పలువురు గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు

## ఎస్ఎల్‌బిసి ప్రమాద స్థలానికి ఎమ్మెల్యేతో కలసి హెలికాప్టర్లో బయలుదేరిన మంత్రి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాద సంఘటనా స్థలానికి శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హెలికాప్టర్లో బయలుదేరారు. శనివారం మధ్యాహ్నం ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన స్థలానికి చేరుకున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రమాద సంఘటన స్థలం వద్ద జరుగుతున్న సహాయక చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న సహాయం సమీక్ష నిర్వహించారు. టన్నల్లో చిక్కుకొని మృతి చెందిన ఎనిమిది మంది మృతదేహాల కోసం కేరళ నుంచి చేపట్టిన క్యాడర్ డాక్స్ పనితీరు పనితీరు 11 బృందాలు చేపడుతున్న సహాయక చర్యల గురించి అధికారులు వివరాలు తెలుసుకున్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేత




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు కుట్టు మిషన్ నేర్చుకోవడానికి శనివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ను అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు జగన్, ప్రధాన కార్యదర్శి అంజి గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం మహిళలందరికీ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారంమహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు %ణతీ% . కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డిలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. మహిళలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు పలు పథకాలు అమలుచేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీకి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలనే ఉద్దేశంతో వారి ఆర్థిక ఎదుగులదకు దోహదపడే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. అనంతరం కూచుకుళ్ళ ఫౌండేషన్ తరుపున ఎమ్మెల్యే దంపతులు%ణతీ%. కూచుకుళ్ల సరిత్ రాజేష్ రెడ్డి వికలాంగులకి వీల్ చైర్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,మాజీ కౌన్సికర్స్,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా, దీక్షలను విరమించండి

### - అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**గోపల్ దిన్నె గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎవరు ఆందోళన చెందవద్దని రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామస్థులకు భరోసా ఇచ్చారు. శనివారం అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమానికి జూపల్లి హాజరైన సమయంలో ఆ గ్రామ సిపిఎమ్ మండలశాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహారధిక్షలు చెప్పట్టడం చూసిన మంత్రి స్పందించి దీక్షలు విరమించాలని సూచించారు. ఈసందర్బంగాసిపిఎమ్ మండల కార్యదర్శి వినతి రూపంలో సమస్యలను మంత్రికి వివరించారు. సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని దీక్ష విరమించాలని సూచించిన వెంటనే దీక్ష విరమించేందుకు సిపిఎమ్ శ్రేణులు అంగీకరించడంతో జూపల్లి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమించడం జరిగింది. అర్హులైన రైతులకు రుణమాఫీ. రైతుభరోసా అమలు కాలేదని నాయకులు మంత్రికి తెలుపడంతో గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ వహించి పార్టీలకు సంబంధం లేకుండా పథకాలు అందేలా చూస్తానని సాంకేతిక సమస్యల కారణంగా రుణమాఫీ అమలులో కొంతమేర ఇబ్బందులు కాలిగాయని రైతులు ఆందోళన చెందాలసిన అవసరం లేదన్నారు. సర్వే నెంబర్. 357భూ సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు భుజాల బాల్ రెడ్డి. సిపిఎమ్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న అధికారులు

### - ఎద్దుల బండ్లు పట్టివేత - యజమానులపై బైండోవర్ కేసులు నమోదు - తహసిల్దార్, కె ఎల్లన్న







**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** మండల పరిధిలో ఊక చెట్టు వాగు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి ట్రాక్టర్లు ఎద్దుల బండ్లపై ఇసుకను తరలిస్తున్నారు శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో తహసిల్దార్ కె, ఎల్లన్న, స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ మండల రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్, క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో చిత్తనూర్ మన్నె వాగు మండలంలోని సీతారాంపేట, అల్లిపూర్, మద్దూర్ ఊక చెట్టు వాగు ప్రాంతాలలో ట్రాక్టర్ పై రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ నిర్వహించి అక్రమ ఇసుక రవాణాపై దాడులు నిర్వహించి ఎద్దుల బండ్ల పై ఇసుకను తరలిస్తున్న 7 ఎద్దుల బండ్లను పట్టుకొని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఇసుకను డంపింగ్ చేశారు పట్టుకున్న ఎద్దుల బండ్లలో ఎద్దులను యజమానులకు అప్పగించడం జరిగింది ఇసుకను తరలించిన ఎద్దుల బండిలో యజమానులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తహసిల్దార్ కే ఎల్లన్న తెలిపారు ఒకవేళ మళ్లీ ఇసుక తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందని తహసిల్దార్ హెచ్చరించారు అక్రమ ఇసుక అడ్డుకున్న వారిలో రికార్డ్ అసిస్టెంట్ రాములు వీఆర్ఏ లు ఉన్నారు

## గీత హాస్పిటల్ వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ వైద్యులు గీత విశ్వనాథ్ దంపతులు శుక్రవారం తమ హాస్పిటల్ లో మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు టిఫిన్ బాక్స్ లను పంపిణి చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతు కుటుంబానికి పట్టుకొమ్మ గా సమాజానికి దిక్సూచిగా నిలిచే మహిళ అన్నిరంగాల్లో రాణించాలని సమాజంలో మహిళలను మగ వారితో సమానంగా చూడాలని మహిళలను గౌరవించాలని సృష్టి కి మూలం స్త్రీ అని అన్నారు అనంతరం మిఠాయిలను పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :** గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్, మద్దూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**